# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శనివారం | SATURDAY | 29.3.2025

హైదరాబాద్ | HYDERABAD | పేజీలు: 12+4 | Pages: 12+4

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 293 ‖ వెల (Price) రూ.6.50

అమావాస్య

శనివారం, సూర్యోదయం: 6-13, సూర్యాస్తమయం: 6-29. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం తిథి: అమావాస్య సాయంత్రం 4-27 వరకు. నక్షత్రం: ఉత్తరాభాద్ర రాత్రి 7-26 వరకు. వర్జ్యం: ఉదయం 6-40 నుంచి ఉదయం 8-05 వరకు. రాహుకాలం: ఉదయం 9-17 నుంచి ఉదయం 10-49 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-13 నుంచి ఉదయం 7-51 వరకు. అమృతకాలం: పగలు 3-10 నుంచి సాయంత్రం 4-36 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## స్మార్ట్ ఫోన్ బానిసలు!



రోజుకు 5 గంటలు గడుపుతున్న భారతీయులు

విస్తరిస్తూ..ఆకర్షిస్తున్న సోషల్, డిజిటల్ మీడియా

› 7

నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# ఇందిరమ్మ భూముల బాట.. రేవంత్ వేలం పాట



**సర్కారు వాదన** X **క్షేత్రస్థాయి వాస్తవం**

హెచ్‌సీయూ పరిధిలోని 400 ఎకరాల భూముల్లో రిజర్వ్ ఫారెస్ట్ లేదు. జింకలు, పులులు, సింహాలు లేవు. ఆ భూముల్లో ఉన్నది కొన్ని గుంటనక్కలు మాత్రమే. ఆ భూములతో యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదు. లేక్స్, రాక్స్ అక్కడ లేవు. కావాలంటే నిజ నిర్ధారణ కమిటీ వేస్తాం.. వచ్చి చూడండి. ఈ భూములను టీజీఐఐసీకి కేటాయించి, బహిరంగ వేలం ద్వారా అంతర్జాతీయ కంపెనీల పెట్టుబడులను రాబట్టాలని చూస్తున్నాం. పరిశ్రమల అభివృద్ధికి దోహదం చేస్తున్నాం. ఆ భూముల చుట్టూ చాలా పరిశ్రమలు ఉన్నాయి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌ను విస్తరించడానికే వేలం వేస్తున్నాం.

- అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడిన తీరు తీవ్ర అభ్యంతరకరం. హెచ్‌సీయూలో ఉన్నది గుంటనక్కలేనంటూ సీఎం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 720 జాతుల మొక్కలు, 10 జాతుల క్షీరదాలు, 15 జాతుల సరీసృపాలు, 200 జాతుల పక్షులు ఉన్నాయి. వందలాది మచ్చల జింకలు, వేలాది నెమళ్లు, నక్షత్రపు తాబేళ్లు స్వేచ్ఛగా విహరిస్తున్నాయి. సీఎం ఇక్కడికి వస్తే, ఆయనకు స్వయంగా చూపిస్తాం. యూనివర్సిటీ పరిధిలోని భూములు జీవ వైవిధ్యానికి కేంద్రంగా ఉన్నాయి. విద్యార్థులు, యూనివర్సిటీపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని సీఎం క్షమాపణలు చెప్పాలి.

- స్టూడెంట్స్ యూనియన్, హెచ్‌సీయూ › 10

**జీవ వైవిధ్యానికి కేంద్రంగా 'గ్రీన్‌లంగ్స్ ఆఫ్ హైదరాబాద్'**

- 1973లోనే హెచ్‌సీయూకు 2300 ఎకరాలు కేటాయించిన నాటి ప్రధాని
- పార్లమెంట్‌లో బిల్లు పెట్టి మరీ యూనివర్సిటీ మంజూరు చేసిన ఇందిర
- 400 ఎకరాల్లో 120 రకాల పక్షులు, 720 జాతుల మొక్కలు, జీవజాతులు
- ఆ భూములను రెవెన్యూ రికార్డుల్లోకి ఎక్కించని కాంగ్రెస్ ప్రభుత్వాలు
- దాన్నే సాకుగా చూపుతూ నేడు 400 ఎకరాలను అమ్మేందుకు ప్రయత్నాలు
- రేవంత్ వ్యాఖ్యలపై భగ్గుమంటున్న విద్యార్థులు.. నేడు దిష్టిబొమ్మల దహనం

**హెచ్‌సీయూ భూముల విక్రయం తెలివితక్కువ నిర్ణయం**

విధ్వంసాన్ని వెంటనే ఆపాలని కేటీఆర్ డిమాండ్

# మెగా టెండర్ల దగా!

## రూ.5,383 కోట్లతో గోదావరి తాగునీటి పనులు

## 'కొందరికే' కట్టబెట్టేందుకు నిబంధనల్లో మార్పు?

**జలమండలి టెండర్లలో జిమ్మిక్కులు**



- జీవో 94కు నీళ్లొదిలి చిత్రవిచిత్రంగా సాంకేతిక అర్హతల రూపకల్పన
- పైపులైన్లకు ఒకలా.. శుద్ధి కేంద్రాలకు మరోలా నిబంధనలు తయారు
- విద్యుత్తు పనుల్లో పొంతన లేకుండా సంస్థల అర్హతల నిర్ధారణ
- రెండు ప్యాకేజీల్లోని ఒకే రకమైన పనులకు సైతం వేర్వేరు ప్రమాణాలు
- బడా కంపెనీలకూ అశనిపాతంలా మారిన అధికారుల నిబంధనలు
- మల్లన్నసాగర్ నుంచి నీటి తరలింపు నిర్ణయంపై ఇప్పటికే విమర్శలు
- గత ప్రభుత్వ ప్రతిపాదనకు భిన్నంగా దూరం, వ్యయం భారీగా పెంపు

వంద కిలోల బరువు మోసే ఒక వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీ ప్రారంభమైంది. నిబంధనల ప్రకారం గతంలో కనీసంగా 50 కిలోల బరువు మోసే వారిని ఎంపిక చేయాల్సి ఉన్నది. కానీ, సెలెక్టర్లు 22 కిలోల బరువు ఎత్తినోళ్లయితే సరిపోతుందని చెప్తున్నారు. 30.. 40.. 150 కిలోల బరువు ఎత్తినవారు వచ్చినా సరే! కుదరదు.. కచ్చితంగా 22 కిలోలు ఎత్తిన అనుభవం ఉన్నవాళ్లే కావాలంటున్నారు. అంటే... వాళ్ల దృష్టిలో ఎవరో 22 కిలోల బరువును ఎత్తిన వ్యక్తి ఉండి ఉండాలి. ఆయన కోసమే వాళ్లు నిబంధనలను అమలు చేశారన్నమాట. జలమండలి ఇటీవల పిలిచిన గోదావరి మంచినీటి పథకంలోని టెండర్ల తీరు ఇట్లనే ఉన్నది.

*గుండాల కృష్ణ*

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, మార్చి 28 (నమస్తే తెలంగాణ): గోదావరి మంచినీటి పథకంలో రూ.5,383 కోట్ల పనుల కోసం జలమండలి టెండర్లను పిలిచింది. అయితే పైపులైన్ల దూరం పెంచి... అంచనా వ్యయాన్ని అంతకంతకూ పెంచి రూపొందించిన పథకం టెండర్లలో అర్హత ప్రమాణాలను ఇష్టానుసారంగా పొందుపరచడం తీవ్ర ఆరోపణలకు తావిస్తున్నది. జీవో 94 ప్రకారం టెండర్ల ప్రక్రియ నిర్వహిస్తున్నామని ఆ డాక్యుమెంట్లలోనే స్పష్టంగా పేర్కొని... ఆ జీవోకే తూట్లు పొడిచి అర్హత ప్రమాణాలను నిర్ధారించడమంటే 'ఎవరి కోసం ఈ ఉల్లంఘనలు?' అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా అధికారులు రూ.5,383 కోట్ల ప్రాజెక్టును కేవలం రెండు ప్యాకేజీలుగా విభజించడమే కాకుండా.. పైపులైన్లు, శుద్ధికేంద్రాలు, రిజర్వాయర్లు, విద్యుత్తు సబ్‌స్టేషన్లు.. ఇలా అన్నిరకాల పనులను ఒక ప్యాకేజీలోనే కుక్కారు. ఒక్కోదానికి ఒక్కో రీతిలో అర్హతలను నిర్ధారించడమే కాదు... అసలు రెండు ప్యాకేజీల్లో ఒకే రకమైన పనులకు సైతం వేర్వేరు అర్హత ప్రమాణాలను పొందుపరచడమేంటో అధికారులకే తెలియాలి. చివరకు ఇంతకంటే ఎక్కువ సామర్థ్యం పనులను చేసినవారు కూడా ఈ టెండర్లలో సాంకేతిక అర్హత సాధించే అవకాశాలు లేకుండా మెలిక పెట్టడంతో కనీస పోటీ లేకుండానే టెండర్ల ప్రక్రియ ముగిసే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయని నిపుణులు కుండబద్దలు కొడుతున్నారు. హైదరాబాద్ › 2వ పేజీలో



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో సభ ఏర్పాట్లను పరిశీలించి మ్యాపులను చూస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

# సంరంభం.. సన్నద్ధం

## ఏప్రిల్ 27న బీఆర్‌ఎస్ రజతోత్సవ మహాసభ

### హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో లక్షల మందితో భారీ బహిరంగసభ

| | |
|---|---|
| బహిరంగసభ ప్రాంగణం | 154 ఎకరాలు |
| 1,213 ఎకరాల్లో ఏర్పాట్లు | |
| పార్కింగ్ 1,059 ఎకరాలు | జనం రాకకు 50 వేల వాహనాలు |
| వాటర్ బాటిళ్లు 10 లక్షలు | దారి పొడవునా అంబులెన్స్‌లు |
| మజ్జిగ ప్యాకెట్లు 10 లక్షలు | |
| వలంటీర్ల సంఖ్య-1500 | |




వరంగల్, మార్చి 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): పద్నాలుగేండ్ల ఉద్యమప్రస్థానం.. పదేండ్ల పాలన మేళవింపు.. ఏడాదిన్నరగా మళ్లీ ఉమ్మడి పాలన నాటి ఆనవాళ్ల నడుమ తెలంగాణ ప్రజల గుండెచప్పుడుగా నిలిచిన బీఆర్‌ఎస్ పార్టీ ఉద్యమ పిడికిలెత్తి రజతోత్సవ వేడుకలకు సిద్ధమైంది. బీఆర్‌ఎస్ 25 ఏండ్ల ప్రస్థానం సందర్భంగా ఏప్రిల్ 27న మరో అద్భుతం ఆవిష్కృతం కానున్నది. లక్షలాది మందితో జరిగే రజతోత్సవ మహాసభకు బీఆర్‌ఎస్ సిద్ధమైంది. హనుమకొండ జిల్లాలోని మండల కేంద్రమైన ఎల్కతుర్తి ఈ మహాసభకు వేదిక అవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది జనాలు, వేలాది వాహనాల రాకపోకలకు అనువుగా ఉండే ఎల్కతుర్తిని మహాసభ వేదికగా బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. గులాబీ దళపతి కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ ముఖ్య నేతలు ఈ మహాసభ ఏర్పాట్లలో › 10వ పేజీలో

## కేంద్ర ఉద్యోగులకు 2 శాతం డీఏ

- కరువు భత్యం పెంచుతూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం
- ఈ ఏడాది జనవరి 1 నుంచి వర్తింపు › 7

## సగమైనా సగవెడదాం!

- మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ అధిష్ఠానం పునరాలోచన
- నాలుగు బెర్తులు నింపి, రెండు ఖాళీగా ఉంచాలని నిర్ణయం
- ముఖ్యనేత ఎత్తులు చిత్తు
- ఎదురు తిరిగిన దక్షిణ తెలంగాణ నాయకుడు › 6

## ఏటీఎం చార్జీల మోత

- ప్రతి నెలా ఉచిత లావాదేవీలు దాటితే ఒక్కో లావాదేవీపై రూ.23 వసూలు.. మే 1 నుంచే › 8
- బ్యాంకులకు ఆర్బీఐ అనుమతి


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 64 | 116 | 200 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 138 | 228 |

Conditions Apply

Issued in the interest of consumers




రంగారెడ్డి జిల్లా మంచాల మండలం చిట్టాపూర్‌లో నీళ్లు లేక ఎండిన వరిపైరును పశువుల కోసం కోస్తున్న రైతు

# నెల గడిచేదెట్ల?

## అడుగంటిన జలాశయాలు.. పొట్ట దశలో వరి పొలాలు

- కృష్ణా బేసిన్‌లో పరిస్థితి మరీ దారుణం
- గోదావరి బేసిన్‌లో తాగునీటికే లభ్యత
- మధ్యతరహా ప్రాజెక్టులదీ అదే పరిస్థితి
- రాష్ట్రమంతా పడిపోయిన భూగర్భ జలం
- సాగునీరు అందక ఎండుతున్న పంటలు
- అయినా దృష్టిసారించని రేవంత్ సర్కార్

హైదరాబాద్, మార్చి 28 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో చాలాచోట్ల వరి చేలు పొట్టదశలో ఉన్నాయి. నీటిని ఎక్కు వ మోతాదులో అందించాల్సిన సమయం ఇది. లేదంటే తాలుగా మారి, దిగుబడి తగ్గిపోయే ప్రమాదముంటుంది. ఎక్కువ మోతాదు సంగతేమో కానీ, చుక్క నీటిని కూడా అందించలేని సంకట పరిస్థితి ఎదురైంది. ప్రధాన ప్రాజెక్టుల్లో నీటినిల్వలు అప్పుడే అడుగంటిపోయాయి. సాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ తదితర మేజర్ ప్రాజెక్టులే కాదు, మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు డెడ్‌స్టోరేజీకి చేరుకున్నాయి. మరో నెల వరకు సాగునీటిని అందించాల్సి › 2వ పేజీలో

## బోర్డు ఉన్నట్టా? లేనట్టా?

- వాటర్ రిలీజ్ ఆర్డర్లు ఇవ్వని కేఆర్‌ఎంబీ
- మీరే తేల్చుకోండంటూ ఇరు రాష్ట్రాలపై భారం
- ఇప్పటికీ నీటిని తరలించుకుపోతున్న ఏపీ
- ఎందరు చెప్పినా కాంగ్రెస్ సర్కార్ పెడచెవిన
- నిలువరించే యత్నమే చేయని ప్రభుత్వం
- సాగర్ ఆయకట్టులో సాగు ప్రశ్నార్థకం › 3



## 'పాలమూరు'కు అనుమతివ్వలేం!

- న్యాయ వివాదం నేపథ్యంలో డీపీఆర్‌ను వెనక్కి పంపాం › 3
- పార్లమెంట్‌లో కేంద్ర జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి వెల్లడి



**మయన్మార్, బ్యాంకాక్‌లో విలయం**

# భారీ భూకంపం 144 మంది దుర్మరణం

- రిక్టర్ స్కేల్‌పై 7.7, 6.8 తీవ్రతతో వరుస ప్రకంపనలు
- కుప్పకూలిన పలు భవనాలు.. పరుగులు తీసిన ప్రజలు
- మృతుల సంఖ్య వేలల్లో ఉండవచ్చునని సమాచారం
- రెండు దేశాల్లో అత్యవసర స్థితి ప్రకటించిన ప్రభుత్వాలు

భారీ భూకంపం రెండు దేశాలను కుదిపేసింది. శుక్రవారం మధ్యాహ్నం రిక్టర్ స్కేల్‌పై 7.7, 6.8 తీవ్రతతో రెండుసార్లు నమోదైన ప్రకంపనలకు మయన్మార్, దాని పొరుగున ఉన్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ చిగురుటాకుల్లా వణికిపోయాయి. 150 మందికి పైగా మరణించారని అధికారులు ప్రాథమికంగా చెప్తున్నా.. ఆ సంఖ్య వేలల్లో ఉండవచ్చునని భావిస్తున్నారు. › 7

## సిరిసిల్లపై మరో కుట్ర!

- పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలకు బ్రేక్
- ఎరువులు, విత్తనాల విక్రయాలు బంద్
- ధాన్యం సేకరించవద్దంటూ ఆదేశాలు › 10
- ఓ ఉన్నతాధికారి వివాదాస్పద నిర్ణయం
- వేములవాడ నియోజకవర్గంలో కొనసాగింపు
- కేటీఆర్‌ను కలిసిన సింగిల్ విండో చైర్మన్లు

## ఇదెక్కడి 'బిల్డ్ నౌ'!

- అమల్లోకి వచ్చి 8 రోజులైనా పదే పదే లోటుపాట్లు
- ఓసీ, టీడీఆర్‌తో అదనపు అంతస్తుకు కానరాని ఆప్షన్
- వచ్చే నెల 2 నుంచి టీజీ బీ-పాస్ విధానానికి స్వస్తి › 6
- కొత్త విధానంలో లోపాలు సవరించని అధికారులు
- హడావుడి నిర్ణయాలపై నిర్మాణదారుల అసంతృప్తి



## ఎండకాలంలో సర్దీ

### దవాఖానలకు భారీగా పోటెత్తుతున్న బాధితులు

- కలుషిత ఆహారం, పానీయాలతో బ్యాక్టీరియా వ్యాప్తి
- యాత్రలు చేసేవాళ్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి › 8
- బయట ఆహారం తినకపోవడమే మంచిది: వైద్యులు